


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి ఆదివారం 10-12-2023 సంపుటి : 06 సంచిక : 91 పేజీలు : 8 వెల : రూ 3-00

# 7.7 శాతానికి చేరువగా జిడిపి

**ఇన్ఫిట్ ఫోరమ్ సదస్సులో ప్రధాని అత్యంత ప్రజాదరణ నేతగా ఎదిగిన మోడీ**

న్యూఢిల్లీ,డిసెంబర్9 ( విభారె) : భారతదేశ జిడిపి వృద్ధిరేటు 7.7 శాతానికి చేరువయ్యే అవకాశ ముందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన 'ఇన్ఫినిటీ ఫోరమ్ 2.0' సదస్సులో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రధాని మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో భారత్ జిడిపి వృద్ధి రేటు 7.7కి చేరువయ్యే అవకాశం ఉంది. నేడు ప్రపంచం మొత్తం భారత్‌పైనే ఆశలు పెట్టుకుంది. ఈ ఆర్థిక వృద్ధి గత పది సంవత్సరాల్లో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ప్రతిబిం బం. భారత్ నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఫిన్‌టెక్ మార్కెట్‌లలో ఒకటి. జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ÷నాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) దాని కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది.' అని అన్నారు. ఇక ఈ సదస్సును ద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'గుజరాత్ ఇంటర్నేషనల్ ÷నాన్స్ టెక్ (జిఐఎఫ్‌టి) సిటీని కొత్త యుగం ప్రపంచ ఆర్థిక, సాంకేతిక సేవల ప్రపంచ నాడీ కేంద్రంగా మార్చాలని తమ ప్రభుత్వం కోరుకుంటుందని ఆయన అన్నారు. అలాగే గ్రీన్ క్రెడిట్స్ కోసం మార్కెట్ మెకానిజంను అభి వృద్ధి చేయడంపై తమ ఆలోచనలను పంచుకోవాలని ఆయన నిపుణులను కోరారు. ఇదిలావుంటే ప్రధాని నరేంద్ర మోదీచరిష్మా మరో సారి ప్రపంచయవనికపై నిలిచింది. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేతగా మోదీ మరోసారి తన పట్టు నిలుపుకున్నారు. యూఎస్ ఆధారిత కన్‌స్టలెన్సీ సంస్థ మార్నింగ్ కన్సల్ట్ డిసెంబర్ 7న విడుదల చేసిన డేటా ప్రకారం.. మోదీ 76




శాతం రేటింగ్ తో అగ్రస్థానంలో నిలిచారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రాడోర్ 66 శాతం ఆమోదం రేటింగ్‌తో జాబితా లో రెండో స్థానంలో ఉన్నారు.స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు అలైన్ బెర్సెట్ 58 శాతం ఆమోదం రేటింగ్‌తో మూడో స్థానంలో నిలిచారు. బ్రెజిల్ లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకి చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. అయితే జా ప్రెసిడెంట్ జో బిడెన్ 37 శాతం ఆమోదం రేటింగ్‌తో ఎనిమిదో స్థానానికి పరిమితమయ్యారు, చెక్ రిపబ్లిక్ ప్రధాన మంత్రి పీటర్ ఫియాలా అతి తక్కువగా 16 శాతం రేటింగ్ పొందారు. బ్రిటన్ ప్రధాన మంత్రి రిషి సునక్ 25 శాతం రేటింగ్ పొందారు. అయితే నిరాకర ణల రేటింగ్ విషయానికొస్తే.. మోదీని 18 శాతం ప్రజలు వద్దనుకుంటున్నారు. వారం రోజుల పాటు ఆయా దేశాల్లో స్టడీ చేసి రిపోర్ట్ విడుదల చేశామని కన్‌స్టలెన్సీ అధికారులు తెలిపారు.మోదీ అంతర్జాతీయ రేటింగ్ లో అగ్రభాగాన నిలవడంపై బీజేపీ నేతలు ఆయన నాయకత్వాన్ని కొనియా డారు.


# సోనియాగాంధీకి ప్రధాని మోడీ జన్మదినోత్సవ శుభాకాంక్షలు



న్యూఢిల్లీ, డిసెంబర్9 :యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో సోనియాకు శు భాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా పలువురు నేతలు కాంగ్రెస్ నాయకురాలికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సైతం సోనియాకు గ్రీటింగ్స్ తెలియజేశారు. 'సోనియా గాంధీకి పుట్టినరోజు శు భాకాంక్షలు. ఆమెకు సంపూర్ణమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ప్రసాదించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా' అంటూ మోదీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. మోదీతో పాటుగా కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్, శశి థరూర్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తదితరులు సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి సాదర స్వాగతం పలికిన హోంమంత్రి తానేటి వనిత





విజయవాడ డిసెంబర్ 9 ( విభారె) కంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాష్ట్ర పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఆత్మీయ స్వాగతం పలికిన రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనితగన్నవరం విజయవాడ విమానాశ్రయంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి సాదర స్వాగతం పలికిన హోంమంత్రి తానేటి వనితఅనంతరం విజయవాడ రాయనపాడులో వికసిత్ సంకల్ప యాత్రను ప్రారంభించనున్న నిర్మలా సీతారామన్



# లోకేష్ పాదయాత్ర మళ్లీ షురూ

పిఠాపురం, డిసెంబర్ 9( విభారె) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నియోజకవర్గం, శీలంవారిపాకలు జంక్షన్ నుంచి నారా లోకేష్ యువగళం పాదయాత్ర మళ్లీ మొదలైంది. ఇటీవల తుపాను కారణంగా ఆయన యువగళానికి విరామం ఇచ్చారు. ఈరోజు యువగళం 217వ రోజుకు చేరుకుంది. ఈ రోజుతో పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించి యాత్ర పూర్తవుతుంది. మధ్యాహ్నం పిఠాపురం నియోజకవర్గం కోనపాపపేటకు చెందిన హేచరీస్ రైతులు నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ సెజ్ ప్రాంతంలో 500 రొయ్యల హేచరీలు ఉన్నాయని, దేశానికి అవసరమైన రొయ్యల సీడ్ లో 50శాతం ఇక్కడే ఉత్పత్తి చేస్తున్నామని వారు తెలిపారు. రూ.50వేల కోట్ల నికర విదేశీ మారక ఆదాయాన్ని కలిగిన రొయ్యల పరిశ్రమలో తామంతా భాగస్వాములం అని వారు చెప్పారు. తమ ఉత్పత్తులకు నాణ్యమైన సముద్రపు నీరు, గాలి, భూగర్భ జలాలు అవసరం అని వారు లోకేష్ కి తెలిపారు. రొయ్యల హేచరీలపై ప్రత్యక్షంగా లక్షలాది మంది ఆక్వారైతులు, వేలాది ఉద్యోగులు ఆధారపడి జీవిస్తున్నారని, సెజ్ ప్రాంతంలో నిర్మించబోయే పరిశ్రమల నుంచి హేచరీలను కాపాడాలని వారు లోకేష్ కి విజ్ఞప్తి చేశారు. రొయ్యల పరిశ్రమను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

హేచరీస్ యజమానులకు నారా లోకేష్ భరోసా ఇచ్చారు. సీఎం జగన్ జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆక్వారంగం సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు లోకేష్. సీడ్, ఫీడ్, మందుల ధరలు, కరెంటు ఛార్జీలు పెంచి ఆక్వా రైతులను అప్పుల్లో ముంచుతున్నారని మండిపడ్డారు. టీడీపీ పాలనలో ఆక్వా రంగంలో రాష్ట్రాన్ని భారతదేశంలోనే మొదటిస్థానంలో నిలిపామని లోకేష్ తెలిపారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులు, హేచరీలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును రూ.1.50కు అందిస్తామని భరోసా ఇచ్చారు. తిరిగి అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులను అన్నివిధాలా ఆదుకుంటామని చెప్పారు లోకేష్. హేచరీస్ దెబ్బతినకుండా అనువైన వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. హేచరీలు ఉన్న ప్రాంతంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## మహాలక్ష్మి పథకం ప్రారంభం..

# మహిళలకు ఉచిత ప్రయాణం

హైదరాబాద్( విభారె) : తెలంగాణలో ఎన్నికల హామీల్లో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు ప్రారంభించారు. అసెంబ్లీ వద్ద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు, యువతులు ఉచితంగా ప్రయాణించే మహాలక్ష్మి పథకాన్ని సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లాంఛనంగా ప్రారంభిం చారు.దీంతో, ఈరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి మహాలక్ష్మి పథకం అమలులోకి రానుంది. తెలంగాణలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్సులు ప్రారంభమయ్యాయి. ఇక, ఆరోగ్యశ్రీ కింద రూ.5



లక్షల నుంచి రూ.10 లక్షల వరకు వైద్యఖర్యులను పెంచుతూ ప్రభుత్వం నిర్ణయ తీసుకుంది. మంత్రులు సీతక్క, కొండా సురేఖ పచ్చజెండాను ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నేడు సోనియా గాంధీ పుట్టినరోజు. డిసెంబర్ 9 తెలంగాణకు పండుగ రోజు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను సోనియా నెరవేర్చారు. నాది తెలంగాణ అని చెప్పుకునే అవకాశాన్ని సోనియా మనకు ఇచ్చారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. తెలంగాణవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం అమలులోకి వస్తుంది. ఆరు గ్యారంటీల్లో భాగంగా రెండు గ్యారంటీలను అమలుచేస్తున్నాం అని అన్నారు.అసెంబ్లీ నుంచి కాంగ్రెస్ మంత్రులు, మహిళ నేతలు బస్సులో ట్యాంక్ బండ్‌కు బయలుదేరారు.

# బంగాళదుంపకు, ఉల్లిగడ్డకు సిఎం తేడా తెలియదు : చంద్రబాబు

బాపట్ల,డిసెంబర్9 ( విభారె) మిచౌంగ్ తుపాను భయంకరంగా వచ్చిందని.. లోతట్టు కాలనీలోని రెండు మూడు రోజులు నీళ్లలోనే ఉన్నాయని టీడీపీ అధినేత చంద్రబాబు తెలిపారు. నేడు ఆయన బాపట్లో మీడియాతో మాట్లాడుతూ బాపట్ల ఒక జిల్లా హెడ్ క్వార్టర్ అని.. అలాంటి జిల్లా కేంద్రంలో కాలనీలు నీటమునగటం దారుణమన్నారు. టీడీపీకి ఓటు వేశారని ఎస్టీ కాలనీ వాసులను ప్రభుత్వం పట్టించుకో లేదన్నారు. యానాదులు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. యానాదులు ఆర్థికంగా బాగా వెనకబడి ఉన్నారన్నారు. ముఖ్యమంత్రికి ఉల్లిపాయకి, బంగాళదుంపకి తేడా తెలియదని చంద్రబాబు పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం హుద్ హుద్ తుపాను సమయంలో 25 కేజీలు బియ్యం, ఐదు వేలు నగదు ఇచ్చామన్నారు. ఈ ప్రభుత్వం మాటలు చెప్తుంది తప్ప పేదలని ఆదుకునే పరిస్థితి లేదన్నారు. యానాదులందరినీ ఆదుకుంటామన్నారు. యానాదుల్లో సైతం రాజకీయ చైతన్యం వచ్చి నాయకులుగా ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

బంగాళాదుంప తేడా తెలియకపోవటం దురదుష్టకరం : దేవినేని ఉమరాష్ట్రంలో వ్యవసాయ భూములకు సాగు నీరు అందించడంలో వైసీపీ విఫలం అయ్యిందని.. ఓ ప్రణాళిక లేకపోవడమే దీనికి కారణమని మాజీ మంత్రి దేవినేని ఉమ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి, తుఫాన్ ప్రభావంతో అన్ని రకాల పంటలు



నాశనం అయ్యాయన్నారు. ఉల్లిపాయకి.. బంగాళాదుంపకి తేడా తెలియని వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారని ఎద్దేవా చేశారు. 8 మంది కౌలు రైతులు చనిపోయారన్నారు. మూడు నెలల్లో తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నీట మునిగిన పంటను చూడడానికి వెళ్తే తమ దగ్గరికి పోలీసులు వచ్చి ఫొటోలు తీస్తున్నారన్నారు. అప్పులు చేసి పంట వేస్తే నోటి దగ్గరకు వచ్చిన పంట నాశనం అయ్యిందన్నారు. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని దేవినేని ఉమా పేర్కొన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 10-12-2023

## కెసిఆర్ అవినీతి కోట ..బయటపడితే ఏం చేస్తారు !

రాజీనామా.. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ సృష్టించిన ట్రెండ్ ఇది.. బహుశా తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి తీసుకుని వెళ్లే క్రమంలో ఆయన వేసిన తొలి అడుగు ఇదే. ఆనాడు డిప్యూటి స్పీకర్గా ఉన్న కెసిఆర్ ఆ పదవికి, సిద్దిపేట శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం ప్రపంచ చరిత్రలో ఓ మైలురాయి. ఆయన రాజీనామా తెలంగాణ ప్రజల్లో ఉత్తేజం నింపింది. జై కెసిఆర్ అన్న నినాదాలకు బీజం వేసింది. అలా మొదలైన ఆయన రాజీనామాల పరంపర ఉద్యమ ప్రస్థానంలో అనేకమార్లు కొనసాగింది. ఇప్పుడు మళ్లీ అదే అస్త్రం ఆయన ఉపయోగించబోతున్నారన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి గజ్వేల్ అసెంబ్లీకి రాజీనామా చేసి మెదక్ నుంచి పోటీకి దిగుతారని బిఆర్ఎస్ వర్గాల్లో అప్పుడే ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉద్యమప్రస్థానంలో రాజీనామాలు చేసిన కెసిఆర్ ఇప్పుడు తన రాజకీయ భవిష్యత్ కోసం రాజీనామా చేస్తారేమో చూడాలి. ఇందులో నిజమెంతో అన్నది త్వరలోనే తేలనుంది. ఎందుకంటే మరో మూడు నాలుగు నెలల్ఓ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఇకపోతే అసెంబ్లీ సమావేశాల వేళ అనూహ్యంగా ఆయన కాలుజారి పడడం..ఆస్పత్రిలో చికిత్స పొందడం వల్ల భవిష్యత్ రాజకీయాలపై కొంత ప్రభావం పడింది. దీంతో కొంతకాలం ఆయన వ్యూహాలను అమలు చేయడం ఆగవచ్చు.. మరోవైపు శాసనసభాపక్ష నేతగా కెసిఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనిని బట్టి ఆయన అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆరోగ్యం కుదుటపడ్డ తరవాత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇకపోతే తాజాగా నిరంతర విద్యుత్ ఇవ్వడం ఒక ఎత్తయితే.. ఇప్పుడా విద్యుత్ చెల్లింపుల కుంభకోణం బద్దలు కానుంది. దాదాపు 85వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు తేలింది. చెల్లింపులకు..నిధుల విడుదలకు పొంతన లేకుండా పోయింది. సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షకు ట్రాన్స్కో, జెన్కో సిఎండి ప్రభాకర్ రావు హాజరు కాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఆహ్వానం లేదని చెబుతున్నా..అది నమ్మశక్యంగా లేదు. ఉదయం నుంచి టీవీల్లో ఈ విషయం ఘోషిస్తున్నా..ఆయన అందుబాటులోకి రాలేదు. విద్యుత్ పంపిణీలో కూడా నిజానిజాలు ఆశ్చర్యం గొలిపేలా ఉన్నాయి. విద్యుత్ పంపిణీ రికార్డులు అడిగతే అధికారులు తెల్లమొహం వేసినట్లుగా తెలుస్తోంది. అలాగే విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు కూడా అయోమయంగా ఉన్నాయి. ఈ క్రమంలో కెసిఆర్ అవినీతి, అక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కార్ గట్టిగానే నిలదీసేలా ఉంది. దీనిపై శ్వేతపత్రం విడుదల చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఇక్కడ ఇరాజకీయాలను కెసిఆర్ ఎలా ఎదుర్కొంటారన్నది చూడాలి. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా తాను చెప్పిందే వేదంగా..ధర్మోపన్యాసం ఇచ్చిన కెసిఆర్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతిపై నోరువిప్పాలి. మొననటికి మొన్న కెసిఆర్ అనుంగు శిశ్యుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కుంభకోణం బట్టబయలు అయ్యింది. ఏడున్నర కోట్లు ఆర్టీసికి, విద్యుత్ శాఖకు బకాయిపడ్డట్లు తేలింది. దీనిపై ఇప్పటిదాక నోరు మెదపలేదు. ఇవన్నీ చుట్టుముడుతున్న వేళ కెసిఆర్ ఒక్కరే రాజీనామా చేస్తారా లేక అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా రాజీనామాలు చేస్తారా అన్నది చూడాలి. రాజీనామాలతో ఇక జనాన్ని బుకాయించడం మాత్రం సాధ్యం కాకపోవచ్చు. రాజీనామా చేసినప్పుడల్లా ఆయన ఇమేజ్ మరింత పెంచుకోవడంలో కెసిఆర్ సక్సెస్ అయ్యారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమం కోసం పదవిని గడ్డిపోచతో సమానంగా విసిరి పారేశారు. పదవులను తృణప్రాయంగా వదిలేసి ప్రజల్లోకి వెళ్లడం...అన్న ట్రెండ్ కెసిఆర్కు మాత్రమే సాధ్యమయ్యింది. అసెంబల్ఈలో మళ్లీ లబ్ది పొందేందుకు గతంలో 9 నెలల ముందే అసెంబ్లీకి రాజీనామాలు చేసి ఎన్నికలకు వెళ్లారు. అప్పుడు లబ్దిపొందారు. కానీ రాజీనామాలు అన్ని వేళలా అనచ్చి రాకపోవచ్చు. ఆనాడు రాజీనామాలు అవసరం..ఇప్పుడు అలాంటి పనిచేస్తే ప్రజలు స్పందించకపోవచ్చు కూడా. తెలంగాణ ఉద్యమంలోనూ..తొలి నాలుగేళ్ల పాలనలోనూ కెసిఆర్ ఏది చేసినా ప్రజలు సమర్థించారు. కానీ గత ఐదేళ్ల కాలంలో అహంకారం తలకెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు. తాజాగా విద్యుత్ బకాయిల జాబితా చూస్తేనే ఇది అర్థం అవుతోంది. నిరంతర విద్యుత్ ముసుగులో అరాచకాలు నడిపారు. ఇది ఒక్కటే ఇప్పుడు బయటకు వచ్చిన వ్యవహారం. ఇక ఆర్థిక శాఖపైనే ప్రభుత్వం శ్వేతపత్రిం విడుదల చేయబోతోంది. అప్పులకుప్ప వివరాలు సమర్పించబోతున్నది. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడరూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా అవినీతికి ఆలవాలంగా నిలిచాయి. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఈ పదేళ్లలో ఇంతగా అవినీతికి పాల్పడడం క్షమించరాని విషయం. తెలంగాణ ఏర్పడ్డ తరవాత తొలి ముఖ్యమంత్రిగా తనకు వచ్చిన సీట్లతో సరిపెట్టుకోకుండా ఇతర పార్టీల వారిని కలుపుకున్నారు. ప్రతిపక్షం అన్నదే లేకుండా చేవారు. అందులో తెలంగాణతో సంబంధంలేని వారిని అనేకులను అక్కున చేర్చుకున్నారు. వారికి మంత్రి పదవులు కట్టబెట్టారు. పెద్ద ఎత్తున ఆకర్శక్ పథకాలకు పదను పెట్టారు. బలం 90 దాటింది. తెలంగాణ ఉద్యమంలో అందరికి అందుబాటులో ఉన్న నేతగా ఉన్న కెసిఆర్ ఎందుకనో సిఎం అయ్యాక అందరితో దూరంగా ఉంటూ వచ్చారు. ఎవరినీ దగ్గరకు రానీయకుంటా ప్రగతి భవన్కు మాత్రమే పరిమితం అయ్యారు. తనతో చనువుగా ఉన్న వారిని సైతం గేటుబయటనే పెట్టారు. ఇలా అవినీతి బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. కలుపుకోలుగుణం లేకపోవడం వల్ల వ్యతిరేక శక్తులు సంఘటితమయ్యాయి చేస్తున్న విమర్శలే నిజమని ఇప్పుడు తేలింది. చీరల పంపిణీ, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అంతా కూడా పందేరంలా సాగడం కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణం అవుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే...అనేక పథకాలను ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి తెలంగానను అప్పులకుప్పగా చేశారు. దీనికి సమాధానం చెబుతారా..

## దేశ అత్యున్నత ప్రధాని పదవినే త్యాగం చేసిన సోనియా గాంధీ..- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే. బాబురావు..



విభారె న్యూస్ డిసెంబర్ 09 కర్నూలు జిల్లా ప్రతినిధి.. దేశ అత్యున్నత ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి త్యాగం చేసిన శ్రీమతి సోనియా గాంధీ త్యాగశీలి అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు ఆమె ఆమె త్యాగాన్ని అభివర్ణించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శ్రీమతి సోనియా గాంధీ బర్త్ డే ఏఐసిసి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు రెండవ శనివారం నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో బాబురావు మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ అవకాశం వచ్చిన ప్రధాని పదవినే తృణప్రాయంగా తోచిపుచ్చి పార్టీ సీనియర్లైన ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధాని పదవి సీట్లో కూర్చోబెట్టిందని ఆమె పార్టీ కోసం చేసిన త్యాగాలను కొనియాడారు.అధికారం కోసం వెంపర్లాడే ఈరోజుల్లో ప్రధానమంత్రి పదవిని సైతం తీసుకోకుండా మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రధానమంత్రిగా చేసిన ఘనత సోనియా గాంధీ కే దక్కిందనీ వారి కుటుంబంలో ఇందిరాగాంధీ, సోనియా గాంధీ భర్త మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ దారుణ హత్యలకు గురైన కూడా భయపడకుండా దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తన ఇద్దరు పిల్లలను కూడా ప్రజల్లోకి పంపి ప్రజాసేవకే అంకితం అవమని పంపించిన ఘనత సోనియా గాంధీ కే దక్కుతుందనీ కావున దేశ భద్రత దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోనికి తీసుకువచ్చి వారి కుటుంబ త్యాగాలకు సార్థకత చేకూర్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముందుగా శ్రీమతి సోనియా గాంధీ పేరుతో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి శ్రీమతి సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు అంటూ నినాదాలు చేసిన అనంతరం కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు మూలింటి మారెప్ప, కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు జాన్ విల్సన్, పిసిసి అధికార ప్రతినిధి ఏ కరుణాకర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, రాష్ట్ర సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బిబతుకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ ప్రమీల, సేవాదళ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏ వెంకట సుజాత, సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, డిసిసి కార్యదర్శులు రియాజ్, ఎజాస్, లాజరస్, ఎస్సీ సెల్ డబ్ల్యూ సత్యరాజు, మైనార్టీ సెల్ ఖాద్రిభాష ఓబిసి సెల్ దేవకుమార్, కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న యన్ సీ బజారన్న, నాగశేషు, వెంకటరెడ్డి, షేక్ మాలిక్, శివానంద్, సౌల్ రాజ్, బి సుబ్రహ్మణ్యం, రాజేంద్రప్రసాద్, అభి నాయుడు, మహిళా కాంగ్రెస్ ఎస్ సారమ్మ కె వెంకటలక్ష్మి పుష్ప లలిత మద్దమ్మ ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కార్తీక వన భోజన ఆహ్వానము...




విభారె న్యూస్ డిసెంబర్ 09 కర్నూలు..కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే బ్రాహ్మణ కార్తీక వన భోజనాలు డిసెంబర్ నెల 10 వ తేది ఆదివారం స్థానిక సంకల్ బాగ్ హరిహర క్షేత్రం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యము మన మధ్య పరిచయ వేదికగా ఉపయోగపడుతుంది. బ్రాహ్మణ కులస్తుల ఐక్యత పెరుగుటకు దోహదపడుతుంది.కావున నగరంలోని బ్రాహ్మణ బంధువులందరు స్మార్త, మధ్వ, వైష్ణవ శాఖ భేదాలకు అతీతముగా ఈ వనభోజనం లో పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కల్లె చంద్రశేఖర్ శర్మ, బ్రాహ్మణ సంఘం సలహాదారులు హెచ్ కె మనోహర్ రావు కార్యదర్శి హెచ్ కె రాజశేఖర రావు లు తెలిపారు.ఈ కార్తీక వన భోజనం కార్యక్రమం నకు స్మార్త, వైష్ణవ, మధ్వ శాఖ బేధాలు లేకుండా కుటుంబ సమేతము గా హాజరు అయి కార్యక్రమం జయప్రదము చేయవలెను అని వారు కోరినారు.ఆ రోజు ఉదయం ధాత్రి పూజ, మహిళ లు పిల్లలకు ఆటల పోటీలు,శంకర వేద విద్యాలయం వేద విద్యార్థులచే చతుర్ వేద స్వస్తి ఆశీర్వచనము అనంతరం అందరికి విందు భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో జి.మా ధవప్రభు, కే.జీ.ప్రభాకర్ రావు, శివరాం ప్రసాద్, ఇస్కాల సురేష్ కుమార్, సుదర్శన రావు సుందర రామ శర్మ, మామిళ్ళపల్లి రాజేష్, ఉమేష్, సూర్యనారాయణ, దామోదర్, త్రినాథ్, విశ్వేశ్వర శర్మ దుర్గా ప్రసాద్ రవి చంద్ర శర్మ ఆలయ అర్చకులు ప్రసన్నస్వామి, సాయికుమార్, గురురాజా తదితరులు పాల్గొని ఈ వేదిక ద్వారా బ్రాహ్మణ ఐకమత్యం చాటాలి అని పిలుపు ను ఇచ్చారు..

## దేవస్థాన అభివృద్ధి కొరకు విరాళం...

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 ప్రముఖ వైష్ణవ క్షేత్రం లక్షలాది మంది ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు శనివారం స్వామివారి దర్శనార్థం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వేకువజాము నుంచే అభిషేకాలు,గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాలుచెల్లించుకున్నారు. తద్వారా దేవస్థానమునకు సేవ టికెట్లు, లడ్డు ప్రసాదాలు, కేశఖండనము, రూము వాడగల ద్వారా ఎనిమిది లక్షల 70 వేల 61 రూపాయి ఆదాయం వచ్చినట్లు దేవస్థాన యాజమాన్యం తెలిపారు. అలాగే గుంతకల్ పట్టణానికి ఎస్బిఐ కాలనీకి చెందిన నారాయణ కుమారుడు ఓబులయ్య దేవస్థాన అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలు సమర్పించినట్లు వారు తెలిపారు. అలాగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా21-12-2023 నుండి 23-12-2023 వరకు ఆలయ ప్రాంగణంలో జంతుబలి నిషేధించినట్లు వారు తెలిపారు కావున భక్తాతులందరూ జంతుబలి కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవాల్సిందిగా తెలిపారు



## చెన్నుపాటి సేవలు చిరస్మరణీయం - యుటిఎఫ్



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం జీవిత పర్యంతం కృషి చేసిన యోధుడు చెన్నుపాటి లక్ష్మయ్య గారు అని జనవిజ్ఞాన వేదిక నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్యం శెట్టి,యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి పేర్కొన్నారు.డోన్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డోన్ మండల శాఖ గౌరవాధ్యక్షులు సంజీవరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన చెన్నుపాటి లక్ష్మయ్య గారి 55 వ వర్థంతి కార్యక్రమం సందర్భంగా లక్ష్మయ్య గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘటితం కాకుండా చేయాలనే కుటిల ఆలోచనతో ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం సంఘాలను కూడా ఏర్పాటు చేయకుండా ఉక్కుపాదం మోపితే లక్ష్మయ్య గారు హైకోర్టు కి వెళ్ళి విజయం సాధించి ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషన్ సంఘం ఏర్పాటు చేసి 1947 లో మహాసభలు జరిపి ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు.లక్ష్మయ్య గారి వారసత్వంతోనే ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఏర్పాటు కావడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు చెన్నుపాటి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డోన్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్,జిల్లా నాయకులు అబ్దుల్ లతీఫ్,లక్ష్మి కాంత రెడ్డి, అంజనప్ప,సుమన్,ప్రసాద్,సంజీవ రాయుడు,చంద్ర మోహన్,సర్వజ్ఞ మూర్తి,అబ్దుల్ కలాం ఆజాద్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ కష్టజీవుల ధర్నాకు తరలి రండి

### ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 09 - వలసలు, కరువు నివారణకు ఉపాధి హామీ పనులు తక్షణమే గ్రామాలలో ప్రారంభించాలని కష్టజీవులను ఆదుకోవాలని, ఈనెల 14న గురువారం విజయవాడ ధర్నా చౌక్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు హాజరయ్యే వలస కూలిలు, గ్రామీణ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో రైతు సంఘం కొకన్వీనర్ సోమన్న, నాయకులు సాంబ, మస్తాన్, మహబూబ్బాషా తదితరులు

## నంద్యాలలో జిల్లాస్థాయి చదరంగం పోటీలు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 09 - ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో శనివారం స్థానిక హనీఫ్ నగర్లోని రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణలో నంద్యాల జిల్లా స్థాయి చదరంగం పోటీలు ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ సుబ్బయ్య, పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్ విద్యాశ్రీ, రాష్ట్ర చెస్ సంఘం జాయింట్ సెక్రెటరీ రామ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చదరంగం పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో ఏకాగ్రత పెరుగుతుందని తద్వారా చదువులలో కూడా రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు.నిరంతర సాధన ద్వారా క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. పోటీలలో దాదాపు 150 మంది చదరంగం క్రీడాకారులు జిల్లా వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు.


# మృతి పట్ల సంతాపం తెలిపిన... గౌతమ్ రెడ్డి.



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 డోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామానికి చెందిన తలారి దుబ్బ సుగాలి అలియాస్ దుబ్బన్న అను తెలుగుదేశం కార్యకర్త మృతి చెందడంతో వారి భౌతిక కాయాన్ని పూలవూల వేసి నివాళులు అర్పించిన డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, పట్టణ కమిటీ నాయకులు పాలరాజు మరియు టిడిపి నాయకులు...

# సచివాలయాలలో ఆకస్మిక తనిఖీలు

## అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 09 -- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఆడదాం ఆంధ్ర కార్యక్రమము రిజిస్ట్రేషన్లు ప్రక్రియ వేగవంతం చేయుటకు శనివారం నంద్యాల మున్సిపాలిటీ నందు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు . వాలంటరీలు మరియు సెక్రెటరీలు అందరూ ప్రజల ఇంటి వద్దకు వెళ్లి ఆడదాము ఆంధ్ర లో నిర్వహించేటువంటి ఆటల గురించి వారికి అవగాహన కల్పించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి క్రీడాకారులను మరియు ప్రేక్షకులను రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని నంద్యాల మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ఉప్పరి పేట. గుడిపాటి గడ్డ ,సలీంనగర్ సచివాలయంలో తనిఖీలు చేసి వారికి తగు సూచనలు చేశారు .

## శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



పెద్దకడబూరు డిసెంబర్ 09 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామికి కార్తీక మాసంలో భాగంగా నాల్గవ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నతుంళం గ్రామం నుండి భక్తులు 70 కుంభాలతో ఊరేగింపుగా చిన్నకడబూరు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి తరలి వెళ్లారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేశఖండన మహోత్సవమునకు హాజరైన సుబ్బారెడ్డి..



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 డోన్ మండల పరిధిలోని చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు తిమ్మయ్య యాదవ్ గమనవరాలు కేశఖండన మహోత్సవమునకు హాజరైన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, రామాంజనేయులు తదితరులు హాజరయ్యారు

# ఆశాల సమస్యల పరిష్కారం కోసం 14, 15వ తేదీల్లో 36 గంటల నిరసన


## సీఐటీయు జిల్లా నాయకులు

-విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 09 - ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని పని భారం తగ్గించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 36 గంటల నిరసన దీక్ష, వంట వార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్షులు వి, ఏసురత్నం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి వి, బాల వెంకట్ డి, లక్ష్మణ్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రమణకుమారి నాయకురాలు షమీం, శిరోమణి, వసంత లతో కలిసి శనివారం సిఐటియు కార్యాలయంలో 36 గంటల వంట వార్పు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి ఏసురత్నం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు వి, బాల వెంకట్ డి, లక్ష్మణ్ ఆశ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి, రమణ కుమారీ లు మాట్లాడుతూ ఆశాల కనీస వేతనం ఇవ్వాలని వారిపై పని భారం తగ్గించాలని ప్రభుత్వ సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశల నియామకాల్లో రాజకీయ నాయకుల జోక్యం తగ్గించాలని ప్రభుత్వమే



నియామకాలు జరపాలని అర్హత కలిగిన ఆశలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా గుర్తించాలని ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు వేతనంతో కూడిన మేటర్నరీ లీవులు అమలు చేయాలని ఇల్లు లేని వారందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోవిడ్ కాలంలో చనిపోయినటువంటి ఆశలకు 10 లక్షల చెల్లించాలని మరణించిన కుటుంబాల్లో ఒకరిని ఆశలుగా తీసుకోవాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా డిసెంబర్ 14 15వ తేదీలలో అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు 36 గంటల నిరసన దీక్షలు తో పాటు వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే 36 గంటల నిరసన దీక్ష కార్యక్రమానికి వంటావార్పు కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు.

# ఏపీ బీజేపీపై ఫోకస్




విజయవాడ, డిసెంబర్ 9, బిజెపి ఏపీపై ఫోకస్ పెట్టిందా? పొత్తులపై కీలక నిర్ణయం తీసుకుందా? ముందుగా ఓ కీలక నాయకుడిని పంపించిందా? సదరు నాయకుడు ఒక నివేదికను బిజెపి పెద్దలకు అందించారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జాతీయ స్థాయిలో చక్రం తిప్పే ఓ నాయకుడు రహస్యంగా విజయవాడ వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. పొత్తులపై ఓ నలుగురు సీనియర్ అధికారుల అభిప్రాయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పొత్తులతో ముందుకు వెళితే ప్రయోజనమా? లేకుంటే ఒంటరి పోరే శ్రేయస్కరమా? అని సదరు నేత విస్తృత చర్చలు జరిపినట్లు సమాచారం. ఎక్కువమంది అభిప్రాయాన్ని క్రోడీకరించి బిజెపి పెద్దలకు నివేదించినట్లు తెలుస్తోంది.2014 మాదిరిగా టిడిపి జనసేన బిజెపి కలిసి వెళ్లాలి అన్నది పవన్ కళ్యాణ్ భావన. చంద్రబాబు సైతం పొత్తు కోసం మొన్నటి వరకు ఆరాటపడ్డారు. కానీ గతం మాదిరిగా ఇప్పుడు అంత ఆత్రం చూపించడం లేదు. పవన్ కళ్యాణ్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో బిజెపి కూడా తమతో వస్తుందని తేల్చి చెబుతున్నారు. అటు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పొత్తుపై ఎటువంటి సానుకూల ప్రకటనలు చేయకపోయినా.. వైసీపీ సర్కార్ పై దూకుడుగా ఉన్నారు. జనసేన విషయంలో సానుకూలంగా మాట్లాడుతున్నారు. అదే సమయంలో టిడిపి పై ఎటువంటివ్యతిరేక వ్యాఖ్యలు చేయడం లేదు.పొత్తులపై ఊగిసలాట జరుగుతున్న ఈ సమయంలో జాతీయస్థాయిలో పలుకుబడి ఉన్న ఓ నాయకుడు ఏపీలో పర్యటించి వివరాలు సేకరించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో కర్ణాటకలో సైతం బిజెపి వ్యవహారాల్లో సదరు నాయకుడు చక్రం తిప్పిన సందర్భాలు ఉన్నాయి. అటువంటి నేత ఏపీలోనే నలుగురు బిజెపి సీనియర్లను కలిసి చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. అయితే అందులో మెజారిటీ నాయకులు చంద్రబాబుతో పొత్తు పెట్టుకోవడమే మంచిదన్న నిర్ణయం వెల్లడించినట్లు తెలుస్తోంది.జగన్ అధికారం దూరం చేస్తేనే మేలన్న స్థిరమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే గతంలో చంద్రబాబు వ్యవహార శైలి సైతం ఈ సందర్భంగా కొందరు నేతలు గుర్తు చేసినట్లు తెలుస్తోంది. గతంలో రెండు సార్లు బిజెపితో పొత్తు పెట్టుకుని చంద్రబాబు చివరి నిమిషంలో దెబ్బేశారు. మరోసారి అదే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందా? అని ఆరా తీసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఉండడంతో చంద్రబాబు మునుపటిలా బిజెపి విషయంలో వ్యవహరించలేరని సదరు నాయకులు చెప్పినట్లు సమాచారం. టిడిపి, జనసేనతో కలిసి వెళితేనే సీట్లు, ఓట్లు పెరుగుతాయని.. ముఖ్యంగా ఎంపీ స్థానాలను గెలుచుకోవచ్చని బిజెపి నాయకులు చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే నివేదికను బిజెపి అగ్ర నేతలకు సదరు కీలక నేత చేరవేసినట్లు సమాచారం. మరి హై కమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.


# పోటీకి దూరమంటున్న ఎంపీలు

విశాఖపట్టణం, డిసెంబర్ 9, ఎంపీలుగా పోటీ చేసేందుకు వైసిపి నేతలు విముఖత చూపుతున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకతతో పాటు ఈసారి భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సి ఉండడమే ఎందుకు కారణం. ఒకప్పుడు ఎంపీ అంటే గౌరవం,మర్యాద. కానీ వైసీపీ ప్రభుత్వంలో ఎంపీ అంటే ఉత్సవ విగ్రహంగానే మార్చారన్న ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో వీలు పెట్టడానికి ఎంపీ కి వీలు లేదు. పైగా ఢిల్లీలో ఎవరిని కలవాలన్నా వైసీపీ హై కమాండ్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్ని చేసి ఎంపీగా ఉండడం అవసరమా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.వచ్చే ఎన్నికల్లో చాలామంది సిట్టింగ్ ఎంపీలు పోటీ చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. వారి మనసంతా అసెంబ్లీ సీట్లు పైన ఉంది. ఎమ్మెల్యేగా పోటీ చేసి మంత్రి అవ్వాలని ఎక్కువమంది భావిస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేగా ఉన్నా చాలు అన్న భావనకు వచ్చారు. రాష్ట్రంలో 25 ఎంపీ స్థానాలు ఉంటే.. అందులో దాదాపు 15చోట్ల కొత్త వారిని ఎంపిక చేయాల్సిన పరిస్థితి వచ్చింది. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఏ స్థానానికి కూడా పెద్దగా డిమాండ్ లేదని టాక్ నడుస్తోంది. ఎవరైనా ఆసక్తి చూపితే రూ. 20 కోట్లు వరకు సమకూర్చుకోగలరా అన్న ప్రశ్న హై కమాండ్ నుంచి వస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో తామంత ఖర్చు చేయలేమని కొంతమంది ముఖం మీద చెప్పేస్తున్నారు. దీంతో బలమైన అభ్యర్థుల కోసం వైసిపి హై కమాండ్ అన్వేషిస్తోంది.ప్రస్తుతానికి మచిలీపట్నం,రాజంపేట, కడప స్థానాల్లో మాత్రమే సిట్టింగ్లకు మరోసారి ఛాన్స్ దక్కే అవకాశం ఉంది. ఎందుకంటే వారంతా దాదాపు సొంత మనుషులే. అయితే మిగతా చోట్ల మాత్రం కొత్త అభ్యర్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంది. టిడిపి జనసేన పొత్తు నేపథ్యంలో.. కొన్ని పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఎంత మాత్రం ముందుకు రావడం లేదు. అక్కడ బలమైన అభ్యర్థుల కోసం వైసిపి హై కమాండ్ జల్లెడ పడుతోంది. రాయలసీమలో సైతం రిజర్వుడు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు పార్టీ ఫండ్ ఇవ్వలేమని తేల్చి చెబుతున్నారు. ఈ తరుణంలో ఆర్థికంగా స్థితి మంతులైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు వైసిపి కీలక నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో కీలక పార్లమెంటు స్థానాల నుంచి బరిలో దిగేందుకు సిట్టింగులు జంకుతున్నారు. కొంతమంది ముందుగానే పోటీ నుంచి తప్పుకుని.. తమ స్థానంలో ప్రత్యామ్నాయ నేతలను చూసుకోవాలని హై కమాండ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ పరిస్థితిని గమనించిన టిడిపి, జనసేన పార్టీ నాయకత్వాలు ఎంపీ అభ్యర్థులుగా బలమైన నేతలను బరిలో దించాలని చూస్తుండడం విశేషం. సాధారణంగా అధికార పార్టీ నుంచి టిక్కెట్ల కోసం ఒత్తిడి ఉంటుంది. కానీ ఏపీలో మాత్రం అందుకు విరుద్ధంగా ఉండడం హాట్ టాపిక్ గా మారింది.

# సీట్లపై క్లారిటీ...

గుంటూరు, డిసెంబర్ 9,టిడిపి, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తయిందా? జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాలపై క్లారిటీ వచ్చిందా? అందుకే విశాఖ లో పవన్ ఆ ప్రకటన చేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వచ్చేది టిడిపి,జనసేన ప్రభుత్వమేనంటూ పవన్ తేల్చి చెప్పారు. ఒంటరిగా పోటీ చేస్తే వైసీపీకే లాభమని.. మీరు చెబుతున్న సీఎం పోస్టు దక్కాలంటే ఇన్ని సీట్లు గెలిపించండి అంటూ పవన్ పార్టీ శ్రేణులకు పిలుపుని వ్వడం చర్చనీయాంశంగా మారిం ది.పొత్తులో భాగంగా జనసేనకు టిడిపి 50 సీట్లు ఇవ్వనుందని ప్రచారం జరుగుతోంది. అయితే అంత సీన్ లేదని 20 నుంచి 30 సీట్లు ఇచ్చే అవకాశం ఉందని టిడిపి వర్గాలు చెబుతున్నాయి. అయితే మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తగ్గాల్సి వచ్చిందని.. కనీసం 40 సీట్లు ఇస్తే కానీ జనసేన ఒప్పుకునే స్థితిలో వినిపిస్తున్నాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే పవన్ కీలక ప్రకటన చేశారు. తాను ఎందుకు టిడిపితో పొత్తు పెట్టుకున్నది? పార్టీ శ్రేణులకు వివరించే ప్రయత్నం చేశారు. విశాఖలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. జనసేన ఒంటరిగా పోటీ చేస్తే వైసిపికి ఛాన్స్ ఇచ్చినట్టేనని తేల్చేశారు. బలమున్న స్థానాల్లో గెలుపు పొందుతామని.. ఓట్లు చీలి వైసీపీకి లాభిస్తుందని.. అందుకే టిడిపి తో కలిసి నడవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు.

# ఏపీలో ఫ్రీ కరెంట్...





విజయవాడ, డిసెంబర్ 9, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో... ఉచిత కరెంట్ నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంతో, ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉచిత కరెంట్‌ను ఇచ్చే విషయాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్‌గా ఆలోచిస్తోంది. త్వరలో జనసేనతో కలిసి విడుదల చేయబోయే తన మ్యానిఫెస్టోలో ఈ విషయాన్ని చంద్రబాబు ప్రస్తావించనున్నట్లు సమాచారం. రెండు వందల యూనిట్ల లోపు కరెంట్ వాడే ఇళ్లు ఒక్క రూపాయి కూడా ఛార్జ్ చెల్లించక్కర్లేదు. ఇదే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం కీలకమైన హామీ కానుంది. అదే సీన్ కర్నాటకలో ఉచిత విద్యుత్ హామీని ఇవ్వడమే కాకుండా దానిని అమలు కూడా చేస్తున్నారు. అదే ధైర్యంతో తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఈ హామీని ఇచ్చింది. వీటితో పాటు ఇచ్చిన ఆరు హామీల దిశగా చర్యలు ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ నూతన ఆర్థిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడిరచారు. తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపుతో, ఏపీలో కూడా ఉచిత విద్యుత్ బ్రహ్మాస్త్రాన్ని తెలుగుదేశం సంధించనుంది. కాంగ్రెస్ కూడా తెలంగాణ లో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి ప్రత్యేక హోదా, సత్వరమే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి వంటివి కూడా ప్రస్తావించనుంది. ఫ్రీ కరెంట్‌తో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, తెలుపు రేషన్ కార్డు ఉన్న మహిళల బ్యాంకు ఖాతాల్లో ప్రతీ నెలా నగదు జమ లాంటి హామీలు కూడా తెలుగుదేశం మ్యానిఫెస్టోలో చోటు చేసుకుంటాయి. వీటిని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో గెలుపు తెలుగుదేశానికి అత్యంత అవసరం. తన పార్టీని కాపాడుకోడానికి ఇదే దాదాపు చివరి అవకాశం. ఇప్పుడు కనుక ఓడిపోతే, సైకిల్‌ను అమాంతం కబళించడానికి భాజపా సిద్ధంగా ఉంది. అందుకే తెలుగుదేశం మ్యానిఫెస్టోలో చాలా హామీలు ఉంటాయి. ఈ హామీలకు అధికార వైకాపా ఎలా స్పందిస్తుందో చూడాలి. ఆంధ్రలో రాబోయేది హామీల కాలం. త్వరలోనే ఇంటికి మూడుపూటలా భోజనం సరఫరా, అన్నం కలిపి నోట్లో ముద్దలు పెడతాం లాంటి హామీలు (క)వినిపించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

## రాష్ట్రంలో జగనన్నకు నియోజకవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి.బోయ వాల్మీకులు అండగా ఉంటాం

### వాల్మీకి నాయకులు. బోయ అల్లయ్య.



పెద్దకడబూరు డిసెంబర్ 09 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండల పరిధిలో. కంబాలదిన్నె గ్రామంలో..శనివారం. బోయ వాల్మీకి నాయకులు అల్లయ్య. విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో.జగనన్న. వెంట. మంత్రాలయం నియోజవర్గంలో. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వెంట. బోయ వాల్మీకులు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటామని.. అల్లయ్య తెలిపారు... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంట. తప్ప. ఇక వేరే రాజకీయ పార్టీలు వెంట బోయ వాల్మీకులు లేరని .కొంతమంది నాయకులు.అంత ఒకటే అంటూ..తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు...మాకంఠంలోప్రాణంఉన్నంత వరకు..రాష్ట్రంలోజగనన్నకు.మా నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కి. వీరి వెంట నడుస్తామని.. ఆయన హామీ ఇచ్చారు.. ఏ ఊరు ఎలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు అండి..2024లో..రాష్ట్రంలోవైఎస్జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా.. మంత్రాలయం నియోజవర్గంలో.. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి నాలుగోసారి.. కచ్చితంగా అఖండ మెజార్టీతో గెలిపించుకుందాం..

## పెళ్లి వేడుకలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి



పెద్దకడబూరు డిసెంబర్ 09 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం చిన్నతుంభళం గ్రామానికి చెందిన బండారి బసవరాజ్ కుమారుడు ప్రశాంత్ వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు వారికి కుటుంబ సభ్యులు స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వీరేష్ దేని, చంద్ర, బద్రి, సర్పంచ్ శివ, జాలవడి ముని, హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి కోట్ల..



విభారె న్యూస్ డిసెంబర్ 09 వెల్దుర్తి..కర్నూలు జిల్లా,వెల్దుర్తి పట్టణంలో టిడిపి నేత ఎరుకల చెరువు శివకుమార్ నూతన గృహప్రవేశకార్యక్రమంఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్లజయ సూర్య ప్రకాష్ రెడ్డితో పాటు డోన్,పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల నుండి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, పెద్ద నేలటూరు పరమేశ్వర రెడ్డి, కదిరికోట ఆదెన్న,మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి. అల్తాఫ్ తదితరులు హాజరై శివకుమార్ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## మహానంది క్షేత్రంలో ఇన్ కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 09- నంద్యాల జిల్లా మహానంది క్షేత్రంలో ఇన్ కమ్ టాక్స్ అడిషనల్ కమిషనర్ వీ సీ మహిధర్ దంపతులు శనివారం దర్శించుకున్నారు. అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు .స్వామి వారికి ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసారు. దేవస్థాన ఈవో చంద్రశేఖర్ రెడ్డి శేష వస్త్రాలు. ప్రసాదాలు అందజేశారు. . వీరి వెంట నంద్యాల అసిస్టెంట్ కమషనర్ శ్రీధర్ పాల్గొన్నారు. అనంతరం వీరు అన్నదాన పథకంకు ,5 వేలు విరాళం అందజేశారు.



## జన భోజనాలు నవ సమాజ నిర్మాణానికి తొలిమెట్టు కావాలి..

**- కులమతాలకు అతీతంగా జనం భోజనం అభినందనీయం...**
**- కర్నూలు లో ఆనందోత్సవాల మధ్య జర్నలిస్టుల జన భోజనం..**
**- హాజరైన జర్నలిస్టులు, రాజకీయ, ప్రజాప్రతినిధులు.**

విభారె న్యూస్ కర్నూలు, డిసెంబర్ 9.కులమతాలకు అతీతంగా నిర్వహించిన జన భోజనం నవ సమాజ నిర్మాణానికి తొలిమెట్టు లాంటిదని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా కర్నూలులో కులమతాలకు అతీతంగా,జన భోజనం నిర్వహించడం అభినందనీయమని వారు ప్రశంసించారు శనివారం కర్నూలు నగర శివారులోని కెవి సుబ్బారెడ్డి విద్యా సంస్థల ఆవరణంలో కులమతాలకు అతీతంగా జర్నలిస్టుల సామూహిక జన భోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు నగర మేయర్ బీ వై.రామయ్య,కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విజయ మనోహరి , అమిలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మీప్రసాద్ ,రెడ్ క్రాస్ అధ్యక్షులు డాక్టర్ కేజీ గోవిందరెడ్డి ,మైపర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఆదిమూలపు సతీష్, కె.వి. సుబ్బారెడ్డి విద్యా సంస్థల అధినేత డాక్టర్ కె వి. సుబ్బారెడ్డి లతోపాటు సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సత్తార్,టీ.విజయ్,కార్పొరేటర్ పద్మలత రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగాపలువురు ప్రముఖులు మాట్లాడుతూ కులం ,మతం, వర్గాలుగా విడిపోతున్న నేటి సమాజంలో అన్ని కులమతాల వారిని ఒకే వేదికపై తెచ్చే విధంగా జర్నలిస్టు సోదరులు జనభోజనాల కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక దృక్పథం తో ఏర్పాటు చేసిన ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్య మత్యం, స్నేహభావం ఏర్పడడానికి దోహదపడతాయని తెలిపారు. టెక్నాలజీ పెరిగి మానవ సంబంధాలు అంతరించిపోతున్న నేపథ్యంలో సామూహిక జన భోజనాలు స్నేహబంధాలు పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని కార్యక్రమానికి హాజరైన వక్తలు చెప్పారు. మానవులంతా ఒక్కటే మనమంతా భారతీయులం అని చాటి



చెప్పే విధంగా ఈ కార్యక్రమంలో అన్ని కుల,మతాలకు చెందిన జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులతో పాటు రాజకీయ ప్రముఖులు, ప్రజలు విద్యావంతులు హాజరై ఆనందోత్సాహాల మధ్య ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహం గా సామూహిక జనభోజనంలో పాల్గొని విందు భోజనం ఆరగించారు.ఈ సందర్భంగా రాజకీయ ప్రముఖులకు సీనియర్ జర్నలిస్టులు అబ్దుల్ సత్తార్,విజయ్ ల సారథ్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జర్నలిస్ట్ సోదరులు వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

## 2వ రోజు వికలాంగుల హక్కుల పోరుబాట యాత్ర కు సంపూర్ణ సంఘీభావం తెలిపిన మల్లెల గ్రూప్స్, జై భీమ్ ఎమ్మార్పీఎస్...

విభారె న్యూస్ డిసెంబర్ 09 ఎమ్మిగనూరు..వికలాంగుల హక్కులు చట్టాలు రాయితీ రిజర్వేషన్ల సాధనకై తలపెట్టిన 100 కిలోమీటర్ల పాదయాత్ర ను, ఎమ్మిగనూరు టౌన్ లోని అన్నమయ్య సర్కిల్ నుండి మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ ఆల్ ఫ్రెడ్ రాజు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీ నాయకులు జండా ఊపి, వికలాంగుల పోరు బాట యాత్రను ప్రారంభించడం జరిగింది. ఈ యాత్రకు జై భీమ్ ఎమ్మార్పీఎస్, మల్లెల గ్రూప్ సభ్యులు సంపూర్ణ సంఘీభావం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి మల్లెల గ్రూప్స్ అధినేత డాక్టర్ మల్లెలల్ఫ్రెడ్ రాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య పాల్గొని, దివ్యాంగుల తో పాటు పాదయాత్ర చేస్తూ, సోమప్పసర్కిల్ లో ఏర్పాటు చేసిన దివ్యాంగుల సభలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,వికలాంగుల హక్కులు చట్టాలు రాయితులు రిజర్వేషన్లు సాధనకై తలపెట్టిన వికలాంగుల హక్కులు పోరుబాట యాత్ర విజయవంతం కావాలని, దివ్యాంగులకు సంబంధించిన న్యాయపరమైన డిమాండ్లు ఏవైతే ఉన్నాయో 6000 రూపాయలు పెన్షన్ గాని, ఇళ్ల స్థలాలు గాని, ఉద్యోగాలు గాని, సబ్సిడీ లోన్లు గాని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తీర్చాలని, దివ్యాంగులు ఆర్థికంగా అభివృద్ధి బాటలో నడిచే విధంగా ప్రభుత్వాలు సహాయ సహకారాలు అందించాలని,దివ్యాంగులు కూడా రాజకీయాలలో ఎదిగి,చట్ట సభలలో ప్రవేశించాలని,దివ్యాంగుల 100కిలోమీటర్లు పాదయాత్ర ను తలపెట్టిన దివ్యాంగుల నాయకులు బి.సి.నాగరాజు, రామాంజినేయులు ను అభినందించి,యాత్ర విజయవంతం కావాలని మాట్లాడడం జరిగింది. అంతేకాక వికలాంగులకు ఆర్థికంగానూ,అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని, ఈ యాత్రకు వివిధ ప్రజా సంఘాలు,వివిధ రాజకీయ పార్టీలు అందరూ కూడా సంఘీ భావం తెలపాలని పిలుపునివ్వడం జరిగింది. ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, జైభీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న, ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జి సురేష్ సుమాల, మండల అధ్యక్షులు



పెద్దాముష్టి అబ్రహం మాదిగ, కార్యదర్శి ఆదాము, ప్రసాద్,నందవరం మండల అధ్యక్షులు శవాలా బుజ్జి బాబు, ఇంచార్జి చిన్న పోతప్ప, నందవరం మండలనాయకులు శాంతి రాజు, భాస్కర్,న్యూ లైఫ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సామేలు, డివైఎఫ్ఐ నాయకులు అజీత్, మల్లెల గ్రూప్ సభ్యులు సతీష్ రంజిత్ సామెల్ సురేష్ వివిధప్రజా సంఘాల నాయకులుకుల సంఘాలనాయకులు మొదలగువారు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో శుక్రవారం గోనెగండ్ల మండల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు:- టీఎన్ఎస్ఎఫ్



గోనెగండ్ల ×గోనెగండ్ల డిసెంబర్ 09 విభారె న్యూస్ ప్రతినిధి× ×తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ డా బి వి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ అనుబంధ విద్యార్థి విభాగం టిఎన్ఎస్ఎఫ్ గోనెగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గోనెగండ్ల మండలం టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బొగ్గు రమేష్ నాయుడు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే విద్యార్థులందరికి ఎంత ఖర్చైనా భరిస్తా, మీ పిల్లలు డాక్టర్, ఇంజినీర్ ఇలా ఏది కావాలన్నా చదువుకోమనండి చదివించే పూచి నాది. విద్యార్థులందరికి మేనమామ ఉండి వారి పూర్తి బాధ్యత నేను తీసుకుంటానని నాడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో హామీలు ఇచ్చారన్నారు. తీరా అధికారంలోకి వచ్చేసరికి మాట తప్పి, మడమ తిప్పడంతో పాటు కంసమామగా మారి విద్యార్థులను నట్టేట ముంచారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు పూర్తి చేయకపోగా ఉన్నత చదువులకు గత ప్రభుత్వాలు అమలు చేసిన పథకాలను సైతం నీరుగార్చారని ఆరోపించారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా విద్యా వ్యవస్థను భ్రష్టుపట్టించారని, నాణ్యమైన విద్య దొరకక విద్యార్థులందరూ పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు పాఠశాలలు మూసివేత, మరో వైపు ఉపాధ్యాయుల కొరత,ఇంకో వైపు పనికి రాని బైజూస్ లో అవినీతి మోతతో విద్యా వ్యవస్థను అథమ స్థాయికి సీఎం చేర్చారని విమర్శించారు. అందుకే గడిచిన నాలుగున్నరేళ్లల్లో దాదాపు 7.50 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలిపోయారని దాదాపు 120కి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇవి జగన్ రెడ్డి హత్యలు కాదా అని ప్రశ్నించారు. వీటన్నిటిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల టీఎన్ఎస్ఎఫ్ నాయకులు ఎన్ వి బాలకృష్ణ,రాజాశేఖర్,ఐటీడీపి సోషల్ మీడియా గోనెగండ్ల మండల అధ్యక్షులు రాంపురం రఫీక్ తదితరులు పాల్గొన్నారు...

## మానవ సేవే మాధవ సేవ...






విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 డోన్ పట్టణ వీధుల్లో ఒక వారం నుంచి తిరుగాడుతున్న మతిస్థిమితం లేని ఒరిస్సా యువకుడికి స్ఫూర్తి సేవా సమితి సభ్యులు సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఒరిస్సా ప్రాంతానికి చెందిన వీర్ లాల్ అనే మతిస్థిమితం లేని యువకుడు జుట్టు పెంచుకుని, మాసిన బట్టలతో, భుజాన బరువైన సంచితో అత్యంత దయనీయ స్థితిలో వున్న పరిస్థితిని చూసి చలించిన స్ఫూర్తి సభ్యులు అతడికి ఆహారం అందించి కాస్త తేరుకున్నాక అతడికి జుత్తు కత్తరించి, స్నానం చేయించి, బట్టలు మార్పించి, అతడికి ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. మతిస్థిమితం లేని యువకుడికి స్ఫూర్తి టీమ్ చేస్తున్న సపర్యలను చూసిన ప్రజలు స్ఫూర్తి సభ్యులను అభినందించారు. నిజమైన దైవ సేవ ఇదే అని ఆ భగవంతుడు మాకు ఈ అవకాశాన్ని అదృష్టంగాభావిస్తున్నామనిస్ఫూర్తిటీమ్‌పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు స్ఫూర్తి మధు, సభ్యులు అంజి యాదవ్, రాం నాయక్, ఆటో అంజి, సునీల్ తదితరులు పాల్గొన్నారు


## పెంపుడు కుక్కలకు డి వార్మింగ్, వ్యాక్సిన్లు వేయించండి...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 9 పశుపతి వెటర్నరీ సర్వీసెస్ యొక్క పాసమ్ పెట్ క్లినిక్ నందు డీవార్మింగ్ ప్రక్రియను ప్రారంభించిన డోన్ వెటర్నరీ డాక్టర్ నాగరాజు (ఒఅ). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కలను పెంచుకునేవారు తప్పనిసరిగా వాటికి వ్యాక్సిన్లు డీ వార్మింగ్లు చేయించాలని ఈ నెల 9, 10 తేదీలలో(శనివారం, ఆదివారం) రైల్వే స్టేషన్ రోడ్డులోని పాసమ్ పెట్ క్లినిక్ లో ఉచిత డీ వార్మింగ్ వేయడం జరుగుతుందని 17 వ తేదీన ఉచిత రేబిస్ వ్యాధి టీకాలను వేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మంగళవారం అమావాస్య సందర్భంగా కార్యదర్శి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు..



విభారె న్యూస్ డిసెంబర్ 9 కర్నూలు...12-12-2023 మంగళవారం అమావాస్య సందర్భంగా సూర్యనారాయణ స్వామి దేవాలయంలో శ్రీ కార్యసిద్ధి ఆంజనేయ స్వామికి శత్రు నివారణ, బాలగ్రహ దోష నివారణ, శని గ్రహ దోష నివారణ, బుద్ధి,బలం,యశో,ధైర్యం, కార్యసిద్ధి, కొరకు ఉదయం 10 గంటలకు సింధూరార్చన జరుగును.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190